క్లుప్తంగా

అడవుల సంరక్షణ అందరి బాధ్యత



అమ్రాబాద్: అడవుల సంరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటీ రేంజర్ వాణి సూచించారు. శుక్రవారం మండలంలోని జంగంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ మనుగడకు అడవులు దోహదం చేస్తాయన్నారు. అడవులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ వాణితో పాటు, ఎఫ్‌బీఓ జోత్స్న సిబ్బంది ఉన్నారు.

గణితంపై అవగాహన



కోడేరు: మండల కేంద్రంలోని మాడల్ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు రిటైర్డు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు డాక్టర్ అనంతప్ప గణిత శాస్త్రంపై అవగాహన కల్పించారు. జ్ఞాపకశక్తి ఎలా పెంపొందించుకోవాలో గణితం ఎలా సులభంగా నేర్చుకోవాలో వివరించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు ఆయనను సన్మానించారు. ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా జగదీష్

అమ్రాబాద్: ఎంపీడీఓగా జగదీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీఓ వెంకటయ్య పదర మండల ఎంపీఈఓగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బల్మూరు నుంచి ఎంపీడీఓ జగదీష్ బదిలీపై వచ్చారు.

రైతుభరోసా అమలు చేయాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: రైతుభరోసా వెంటనే అమలు చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద నిర్వహించిన ఆ సంఘ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు పండుగ పేరుతో ప్రభుత్వం రైతులను పక్కదోవ పట్టిస్తోందని ఆరోపించారు. నాయకులు కొమ్ము రాము, రాజు, జనార్దన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ

తెలకపల్లి: మండలంలోని గౌరారం 1వ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. బాలామృతం, గుడ్లు, పౌష్టికాహారాన్ని అంగన్‌వాడీ టీచర్ ప్రభావతమ్మ అందజేశారు. అరుణమ్మలు, సిబ్బంది ఉన్నారు.

అంబులెన్స్‌లో ప్రసవం

మన్ననూర్: అమ్రాబాద్ మండలం నల్లమల అటవీ లోతట్టు ప్రాంతం సార్లపల్లి గ్రామానికి చెందిన నిమ్మల బయ్యమ్మ శుక్రవారం పురిటి నొప్పులతో బాధపడుతుండటంతో గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. మహిళను పరీక్షించి వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా పురిటి నొప్పులు అధికం కావడంతో సిబ్బంది మహిళకు సాధారణ కాన్పు అయ్యేలా కృషి చేశారు. సిబ్బంది మల్లేష్, రమేష్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



వెల్దండ: మండంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఎమ్మెల్యేలు హరీష్‌రావు, పాడి కౌశిక్‌రెడ్డిలను పోలీసులు అరెస్టు చేయడంతో బీఆర్‌ఎస్ మండల నాయకులు ఆందోళన చేయకుండా ముందస్తు అరెస్టు చేశారు. జంగిలి నిరంజన్, శ్రీనివాసులు, నాగయ్య, నిరంజన్ లను అదుపులోకి తీసుకొని సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.

కార్మికులకు వైద్య శిబిరం

అచ్చంపేట: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కార్మికులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమిషనర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కార్మికులు కృషి మరిచిపోలేమన్నారు. అనంతరం కార్మికులను సన్మానించారు.



నాగర్‌కర్నూల్‌లో..



తాడూరు తహసీల్దార్ కార్యాలయంలో..



పెంట్లవెల్లి కొత్తబస్టాండ్‌లో..



అచ్చంపేటలో..

అంబేడ్కర్‌కు ఘన నివాళి

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల, కులసంఘాల నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అంబేడ్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. చారకొండలో పెన్నులు అందజేశారు. వక్తలు మాట్లాడుతూ దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను కొనియాడారు. అందరికి సమాన హక్కులు, సమన్యాయం కల్పించిన మహనీయుడు అంబడ్కర్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడుద్దామని కోరారు.



కల్వకుర్తిలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యం



కొల్లాపూర్‌లో



ఊర్కొండలో..



చారకొండ మండలం జూపల్లిలో



వెల్దండ మండలం పెద్దాపూర్‌లో..



కోడేరులో

మహాసభలను విజయవంతం చేయండి



పెంట్లవెల్లి: సీపీఎం మూడోసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు ఈశ్వర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నారు. అచ్చంపేటలో 14, 15 తేదీల్లో మహాసభలు నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. 14న సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు పీవీ రాఘవులు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాన్ వెస్లీ హాజరుకానున్నారని పేర్కొన్నారు. సమావేశంలో శ్రీనివాసులు, ఎల్లగౌడ్, మధు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: అచ్చంపేటలో ఈ నెల 14,15న నిర్వహించే జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని మండల సీపీఎం కార్యదర్శి శివవర్మ కోరారు. శుండలంలోని గేమ్యానాయక్ తండాలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.

వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం

వెల్దండ: వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం చేకూరుతుందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోలే రాజుమాదిగ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ కార్యాలయంలో నిర్వహించిన మాదిగ కులస్తుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తర్వలో కల్వకుర్తి పట్టణంలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



దేవల్‌తిరుమలాపూర్‌లో వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

పెద్దకొత్తపల్లి: వరిధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటునట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. శుక్రవారం ఆదిరాల, పెద్దకొత్తపల్లి, దేవల్‌తిరుమలాపూర్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు లారీలలో తరలించాలని మహిళా సంఘాలకు, సింగిల్‌విండో సభ్యులకు తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న రైస్ మిల్లర్‌లను తనిఖీలు చేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ లత, డీసీఎస్‌ఓ శ్రీనివాస్, తహసీల్దార్‌లు జీకే మోహన్, రాఘవేందర్‌రెడ్డి, హేమ్లానాయక్, రమేష్, ఆర్‌ఐ శివకృష్ణ పాల్గొన్నారు.

డీఈఓకు సన్మానం



నాగర్‌కర్నూల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నూతనంగా నాగర్‌కర్నూల్ డీఈఓగా బాధ్యతలు చేపట్టిన రమేష్‌కుమార్‌ను శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు సన్మానించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష జేఏసీ అధ్యక్షుడు పెద్దకొత్తపల్లి మురళీ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకంపై తనిఖీలు



పెద్దకొత్తపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో 2023వ సంవత్సరం ఏప్రిల్ నుంచి 2024 ఏప్రిల్ వరకు ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టిన రూ.4 కోట్ల పనులపై సామాజిక తనిఖీ బృందాలు గ్రామసభలు, తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగేందర్ తెలిపారు. సాతాపూర్, ముష్టిపల్లి, జొన్నలబొగుడ గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఎస్ఆర్పీ నర్సయ్య ఆధ్వర్యంలో 10 మంది పీఆర్పీలు తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. 10న మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల స్థాయి సామాజిక తనిఖీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



లింగాల: మండలంలోని అంబట్‌పల్లి పబ్బతి ఆంజనేయస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన వివిధ దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. శివలింగం, నంది, సీతారాములు, శ్రీకృష్ణ విగ్రహాలను శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. వేడుకల్లో గ్రామ పెద్దలు, సేవా సమితి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి హోమం



కందనూలు: జిల్లా కేంద్రంలోని వినోభానగర్ కాలనీలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం స్వామివారికి సుప్రభాత సేవ సామూహిక అభిషేకాలు, లక్ష్మీగణపతి హోమం, ఆంజనేయ స్వామి నవగ్రహదేవత హోమ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఉదయం 11 గంటలకు స్వామివారి కల్యాణం నిర్వహిస్తునట్లు ఆలయ పూజారి నర్వ వేంకటేశ్వర శర్మ తెలిపారు. సుబ్బారావు, శివసాయివరప్రసాద్‌శర్మ ఉన్నారు.

దుర్వాసనతో అవస్థలు



మండల పరిషత్ కార్యాలయం



ప్రహరీ లోపల చెత్తచెదారం

బల్మూర్: మండల పరిషత్ కార్యాలయం సముదాయంలో ఎంపీడీఓ, తహసీల్దార్, ఐకేపీ, ఈజీఎస్ కార్యాలయలతో పాటు బీసీ బాలికల వసతి గృహం, కస్తూర్బాగాంధీ విద్యాలయాలు ఉన్నాయి. ఒకపక్క ప్రహరీ కూలడంతో పిచ్చిచెట్లు, పొదలు కమ్ముకున్నాయి. స్థానికంగా నివాసం ఉండే వారు నిత్యం బహిర్భూమికి కార్యాలయ ఆవరణలోకి వెళ్తున్నారు. దీంతో దుర్వాసనతో ప్రజలు, అధికారులు అవస్థలు పడుతున్నారు. కంపువాసన భరించలేక పోతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. సముదాయం లోపల ఉన్న బీసీ వసతి గృహం ప్రహరీ లోపల స్థానికులు పెంట కుప్పలు కూడా వేసినా పట్టించుకునే నాథులే లేకుండా పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్ధ్యంపై నిత్యం గ్రామాల్లో సూచనలిచ్చే అధికారుల కార్యాలయాల ఆవరణలే అపరిశుభ్రంగా నెలకొన్నా పట్టించుకోకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రహరీని నిర్మించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ రాఘవులు వివరణ కోరగా కంపు వాసన నిజమేనని స్థానికులకు గతంలో చెప్పినా వారు తీరు మారలేదని పేర్కొన్నారు. కూలిన ప్రహరీ నిర్మించి పిచ్చి చెట్లను తొలగిస్తామని తెలిపారు.

పశుసంపదను కాపాడుకుందాం



వెల్దండ: పశుసంపదను కాపాడుకుందామని పశువైద్య అధికారి శ్యాంసుందర్ కోరారు. శుక్రవారం వెల్దండ, రాచూర్ గ్రామాల్లో జాతీయ సేవా పథకం ద్వారా పశువైద్య శిబిరాలను నిర్వహించారు. రైతులకు మందులను పంపిణీ చేశారు. డాక్టర్లు నాగరాజు, పండిట్‌రెడ్డి, పద్మజ, అరుణ, రాంసింగ్, విజయడెయిరీ మేనేజర్ ప్రియాంక, బీఎంసీయూ చైర్మన్ యాకూబ్, సూపర్‌వైజర్లు కృష్ణ, జంగయ్య, పర్వతాలు, లింగమయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

గ్యారంటీల గారడీతోనే కాంగ్రెస్‌కు అధికారం

ఉప్పునుంతల: ఆరు గ్యారంటీల గారడీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు దుడ్డు ఎల్లయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి కాకునూరి బ్రహ్మచారి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆరు అబద్ధాలు, 66 మోసాల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ముద్రించిన కరపత్రాలను ఆయన ప్రజలకు పంపిణీ చేశారు. హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ కాలాయాపన చేస్తోందని ఆరోపించారు.

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

తెలకపల్లి: బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోసేరు సంస్థ ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని గౌరారంలో బాల్యవివాహాల నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. రజిత, ప్రభావతమ్మ, అరుణ, కురుమూర్తి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్‌చైర్ల పంపిణీ



కొల్లాపూర్: పట్టణంలోని మహెబూబ్ ఫంక్షన్ హాల్‌లో దివంగత బీఆర్‌ఎస్ నాయకుడు గాదెల రత్నప్రభాకర్‌రెడ్డి 5వ వర్ధంతిని శుక్రవారం ఆయన సతీమణి, మాజీ ఎంపీపీ సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వీల్‌చైర్‌లు, ట్రైసైకిల్‌లు, వినికిడి యంత్రాలను సుధారాణి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ఇమానుయేల్, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, అగ్రస్వామి, పుట్టపాగ రాము, కారంగి నర్సింహ్మ, చంటి, నల్లవెల్లి రాముడు, కలమంద శ్రీనివాసులు పలువురు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి

వీపనగండ్ల: నేరాలు, దొంగతనాల నివారణలో అత్యంత కీలకపాత్ర వహించే సీసీ కెమెరాల ఏర్పాటు కోసం దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్‌ఐ రాణి విజ్ఞప్తి చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రధాన కూడలీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల దొంగతనాలు, నేరాలకు పాల్పడిన వారిని వేగంగా గుర్తించవచ్చన్నారు. డ్రగ్స్, జూదం, పేకాటకు దూరంగా ఉండాలన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన



నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

బల్మూర్: విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించేందుకు శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయానికి బీఆర్‌ఎస్ నాయకులు వెళ్లారు. అనుమతించక పోవడంతో వారు విద్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు కుర్ర వంశీనాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్బంధ పాలన సాగుతోందని విమర్శించారు. విద్యాలయంలో భోజనాన్ని పరిశీలించేందుకు వస్తే అనుమతించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎడగడతామమనే ఉద్దేశ్యంతో వసతి గృహల్లోకి అనుమతించడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు ఫోన్‌లో డీఈఓతో మాట్లాడగా విద్యాలయంలోకి ఇతరులకు అనుమతి లేదని తల్లిదండ్రుల సమావేశానికి హాజరై సమస్యలు తెలపాలని వివరించారు. బీఆర్‌ఎస్ నాయకులు నాగయ్య, తిరుపతి, రాములు, చందు, సుల్తాన్,రఫీ,నిరంజన్, ఎర్రన్న, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



ఎర్రవల్లితండాలో రికార్డులు పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు

వెల్దండ: ఉపాధ్యాయులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ఎంజీతండా, ఎర్రవల్లితండా, ఎర్రవలి, సిలోనిబండతండా పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అనుమతులు లేకుండా సెలవు పెడితే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఎర్రవల్లి తండా పాఠశాల ఉపాధ్యాయుడు మనోహర్‌రెడ్డి గురువారం ఎలాంటి అనుమతులు లేకుండా సెలవు పెట్టడంతో షోకాజ్ నోటీసులు ఇవ్వాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అనంతరం ఆయా పాఠశాలల్లో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట సీఆర్పీ పెంటయ్య, తదితరులు ఉన్నారు.

జాయింట్ సెక్రెటరీకి సన్మానం

నాగర్‌కర్నూల్‌రూరల్: ఇటీవల హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థి సంఘానికి నిర్వహించిన ఎన్నికల్లో జాయింట్ సెక్రెటరీగా త్రివేణి గెలుపొంది శుక్రవారం మొదటిసారి నాగర్‌కర్నూల్‌కు వచ్చారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు త్రివేణిని సన్మానించారు. నాయకులు ధనుంజయ్య, అంజి, పరశురాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడి అంత్యక్రియలకు చేయూత

తెలకపల్లి: మండలంలోని చెన్నంపల్లి బాలస్వామి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. అంత్యక్రియల కోసం నిర్వహణ కోసం కుటుంబసభ్యులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య వృద్ధుడి అంత్యక్రియలను సొంత ఖర్చులతో నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. కార్యక్రమంలో వాటర్ లక్ష్మణ్, ఎండీ ఫరీద్, బాలస్వామి, రవి, సురేష్, ఆంజనేయులు, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



వెల్దండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఖో-ఖో, వాలీబాల్, వ్యాసరచన, రన్నింగ్‌పోటీలు బాలుర, బాలికల నిర్వహించిన క్రీడలు శుక్రవారంతో ముగిశాయి. విజేతలకు పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ బహుమతులను అందజేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు సంతోష్, ప్రిన్సిపాల్ గోపాల్‌రావు, స్రవంతి, వెంకట్, నిరంజన్, శ్రీనివాసులు, చందు, భీరయ్య, మల్లేష్, తదితరులు ఉన్నారు.

డబ్బా తొలగింపు



పెద్దకొత్తపల్లి: మండలంలోని సాతాపూర్‌లో జాతీయ రహదారి 167 రోడ్డు పనులకు గ్రామంలోని జిరాక్స్ యజమాని తరుచుగా ఆటంకం కలిగిస్తున్నాడు. ఈ విషయాన్ని సంబంధిత కాంట్రాక్టర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా శుక్రవారం తహసీల్దార్ మోహన్, ఎస్‌ఐ సతీష్‌లు గ్రామానికి చేరుకొని జిరాక్స్ డబ్బాను ఇటాచ్ సహాయంతో తొలగించారు. రోడ్డు నిర్మాణ పనులకు ప్రజలు సహకరించాలని అధికారులు కోరారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత



చారకొండ: ఆధ్యాత్మికతతో ప్రశాంతత కలుగుతుందని యువ వికాస్ జిల్లా అధ్యక్షుడు కొండల్ అన్నారు. మండలంలోని గోకారం ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. గ్రామంలో రామాలయం నిర్మాణం చేపట్టేందుకు గ్రామస్తులతో చర్చించారు. ఆలయాలు లేని గ్రామాల్లో కొత్త ఆలయాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నామన్నారు. యువ వికాస్ బాధ్యులు శివప్రసాద్, గోపాల్, అంజనేయులు, రవి, రమేష్, బ్రహ్మచారి, శ్రీను, ఈశ్వరయ్య, రామస్వామి తదితరులు ఉన్నారు.

అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా మహేష్

అచ్చంపేట: తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అచ్చంపేట అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా శుక్రవారం పట్టణానికి చెందిన దొడ్ల మహేష్ యాదవ్ ఎన్నికయ్యారు. ఎన్నికకు సహకరించిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.